www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు :
☎ 82474 67562
Email Id : nagaranijam@gmail.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక



సంపుటి : 14 | సంచిక : 66 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 29,శుక్రవారం,మే 2026 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 14 | Issue : 66 | Rangareddy | Editor : Yela Purushotham | 29,Friday,May,2026 | Pages : 4+ | Price : 3/-

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

### మల్కాజిగిరి టీడీపీ ఆడ్ హక్ కమిటీ సభ్యుడు బి.ఎన్.రెడ్డి టీడీపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో

## శ్రీ ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ





వనస్థలిపురం, 28, మే (నగర నిజం) :తెలుగుప్రజల ఆరాధ్య దైవం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి టీడీపీ ఆడ్ హక్ కమిటీ సభ్యుడు బి.ఎన్.రెడ్డి టీడీపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం నిర్వహించారు.బి.ఎన్.రెడ్డి నుంచి వనస్థలిపురంలోని ఎన్టీఆర్ చౌరస్తా (పనామా గోడౌన్) వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు టీడీపీ జెండాలు, ఎన్టీఆర్ చిత్రపటాలతో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ తెలుగు జాతి గర్వకారణమని, ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రేటినేని వెంకటేశ్వరరావు, అజిత్ నాయుడు, నాగేశ్వరరావు నాయుడు, శివ, అనిల్, మహేశ్వరరావు, నారాయణ, మాధవరావు, బాలకృష్ణ, కిరణ్, వెంకటేష్, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇచ్చిన మాట నెరవేర్చిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**రూ. 2.35కోట్లతో మంతట్టి-తాండూర్ బిటి రోడ్డు**

**యాభై ఏళ్ళ కల సాకరమైంది**

**మంతట్టి గ్రామ కాంగ్రెస్ నాయకులు సురేష్ కుమార్..**





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 28 :రూ. 2.35కోట్లతో మంతట్టి నుంచి తాండూర్ కి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారాలతో బిటి రోడ్డు వేయడం సంతోష కరమని.. యాభై ఏళ్ళ కల సాకరమైందని వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతట్టి కాంగ్రెస్ నాయకులు సురేష్ కుమార్, గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ.. గత ఎన్నికల ప్రచారంలో భాగంగా మంతట్టి నుంచి తాండూర్ కి బిటి రోడ్డు కావాలని అడిగితే ఇచ్చిన మాట ప్రకారం.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రోడ్డు మంజూరు చేసి మాట నెరవేర్చారని గుర్తు చేశారు.అదేవిదంగా మంతట్టి నుంచి తాండూర్ కి కేవలం 8 కిలోమీటర్లు దూరం ఉందని.. తద్వారా రైతులకు, ప్రజలకు సమయ భారం తగ్గి ఎంతో మేలు జరిగిందని అన్నారు.మరోవైపు నారాయణ పూర్ చెరువు నుంచి ఈ రోడ్డు కోసం మొరం అందించిన ఆ గ్రామ సర్పంచ్, పెద్దలకు, రోడ్డు కోసం సహకరించిన మంతట్టి రైతులకు, కాంట్రాక్టర్ కి ధన్యవాదములు తెలియజేశారు. కాగా,.. నెలలోనే మంతట్టి - తాండూర్ బిటి రోడ్డును పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.రానున్న రోజుల్లో ఎమ్మెల్యే వెంట ఉండి. ఖచ్చితంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మరిసారి గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## త్యాగానికి, భక్తికి, విశ్వాసానికి ప్రతీక.. బక్రీద్

**యాలాల మండల కేంద్రం లో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు**



నగరనిజం తాండూర్ ప్రతినిధి మే 28 :బక్రీద్ పండుగ త్యాగానికి , భక్తికి , విశ్వాసానికి ప్రతీక అని యాలాల సర్పంచ్ శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్, యాలాల కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం రోజు వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని బక్రీద్ పండుగత్యాగానికి , భక్తికి ,విశ్వాసానికి ప్రతీక అని.. మహమ్మద్ ప్రవక్త బోధించి సమైక్యతను, సహోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ మెంబర్ జిలాని, 6వ వార్డ్ నంబర్ శేఖర్, ఉపాధ్యక్షులు మోహిజ్, కార్యదర్శి హైమద్, అచ్యుతాపూర్ మాజీ సర్పంచ్ మధు సుధన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు అక్బర్ బాబా,వార్ల సులేమాన్, మైను, మల్ సాబ్ జమీర్, బషీర్, ముస్తఫా, గఫూర్, నసిర్, రజాక్, అనిఫ్, ఫైయాజ్, మబ్బుల్, మక్సుద్, టైర్ పంచార్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగరనిజం తాండూర్ ప్రతినిధి మే 28 :వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం యాలాల్ పర్యటనలో భాగంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో మాట్లాడి ధాన్యం కొనుగోలుపై ఆరా తీసారు.అనంతరం జిల్లా అధికారులతో, మిల్లర్లతో, ట్రాన్స్పోర్ట్ వారితో ఫోన్ లో మాట్లాడుతూ.. తాండూర్ నియోజకవర్గంలో స్టాక్ పాయింట్స్ పూర్తిగా ధాన్యంతో భర్తీ అవ్వడంతో ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతాల్లో స్టాక్ పాయింట్స్ గుర్తించడంతో తాండూర్ ప్రాంతంలో గల ధాన్యంను ఇతర స్టాక్ పాయింట్స్ కు తరిలించే విధంగా పూర్తి ఏర్పాట్లు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నాయకులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో మద్యం మత్తులో మహిళ హల్చల్

**హైదరాబాద్ నుండి ఢిల్లీ వెళ్తున్న ప్రయాణికురాలు**

**మహిళను అదుపులోకి తీసుకొని ఎయిర్పోర్ట్ పోలీసులకు అప్పగించిన భద్రతా సిబ్బంది**







రాజేంద్రనగర్, మే 28(నగరనిజం ప్రతినిధి) : తాగిన మైకంలో ఓ ప్రయాణికురాలు శంషాబాద్ విమానాశ్రయంలో హల్చల్ చేసింది. హైదరాబాద్ నుండి ఢిల్లీ వెళ్తున్న ప్రయాణికురాలు.... తాగిన మైకంలో ఎయిర్ లైన్స్ సిబ్బందిపై హంగామా సృష్టించింది. హైదరాబాద్ నుండి ఎయిర్ ఇండియా విమానంలో ఢిల్లీ వెళ్తున్న ఓ మహిళా ప్రయాణికురాలు మద్యం మత్తులో విమానాశ్రయానికి వచ్చింది. అయితే బోర్డింగ్ సమయంలో ఎయిర్ లైన్స్ సిబ్బందితో వాగ్వాదానికి దిగిన సదరు ప్రయాణికురాలు హంగామా సృష్టించింది. దీంతో ఎయిర్ లైన్స్ సిబ్బంది శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన సిఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది... సదరు మహిళా ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకొని ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులకు అప్పగించారు. దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

## లారీల కొరత వల్ల ముందుకు సాగని వరి కొనుగోళ్లు..



నగరనిజం తాండూర్ ప్రతినిధి మే 28:(యాలాల ):వికారాబాద్ జిల్లా యాలాల మండలం విశ్వనాథ్ పూర్,యాలాల మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోళ్లు అస్తవ్యస్తంగా మారాయి. రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా ధాన్యం కొనుగోలు చేయడం లేదు. ప్రభుత్వం, అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు చేశామని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. కొనుగోలు కేంద్రాలకు లారీలు రావడంలేదు.అధికార యంత్రాంగం రైతుల బాధలు అర్థం చేసుకుని వెంటనే లారీలు వచ్చేలా చర్యలు చేపట్టాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా వజీర్ ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ జన సమితి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సన్మానం**





ఎల్.బి నగర్, మే 28 (నగర నిజం): కొత్తపేట మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ జన సమితి స్టేట్ ఆర్గనైజ్ సెక్రటరీ సత్తూరి పుష్పనీలా గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవలో వజీర్ ప్రకాష్ గౌడ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమ్మరి గౌరీతో పాటు పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభినందనలు తెలిపారు.

## ధర్మగిరి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**బాబా భక్తులకు అన్నదానం చేసిన ధర్మగిరి సాయిబాబా సేవా ట్రస్ట్ కమిటీ**









రాజేంద్రనగర్, మే 28(నగరనిజం ప్రతినిధి) : గురువారం కావడంతో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయానికి భక్తులు పోటెత్తారు. హైదరాబాద్ జంట నగరాలతో పాటు శంషాబాద్ పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ధర్మగిరి క్షేత్రం భక్తులతో సందడిగా మారింది. మరోవైపు ధర్మగిరి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు శ్రీ ధర్మగిరి సాయిబాబా సేవా ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని మామిడిపల్లి రోడ్డులో గల ధర్మగిరి సాయిబాబా ఆలయానికి క్రమక్రమంగా భక్తుల తాకిడి పెరుగుతోంది. ప్రతిరోజు బాబా ఆలయానికి సాధారణంగా తరలివచ్చే భక్తులు... గురువారం తో పాటు ఆదివారం రోజుల్లో భారీగా తరలివస్తూ బాబా దర్శనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాడు హైదరాబాద్ జంట నగరాలతో పాటు శంషాబాద్ పరిసర గ్రామాల నుండి భక్త జనం ధర్మగిరి క్షేత్రానికి భారీగా తరలివచ్చారు. ఈ మేరకు మహా హారతి లో పాల్గొన్న భక్తులు హారతి అనంతరం బాబా దర్శనం చేసుకుని తరించారు. మరోవైపు గురువారం కావడంతో ధర్మగిరి సాయిబాబా సేవా ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టీలు శివ సాయి దత్తు బప్పనాడు, స్వాతి దత్తు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. శివ సాయి దత్తు వంటశాలలో స్వయంగా అన్న ప్రసాదాన్ని వండి వార్చారు. ధర్మగిరి క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు ప్రతి ఆదివారం, గురువారం రోజుల్లో అన్నదానం చేయడం జరుగుతుందని ఆలయ ట్రస్టీలు శివ సాయి దత్తు బప్పనాడు, స్వాతి దత్తు ప్రకటించారు. అన్నదానం కార్యక్రమాన్ని కొనసాగించడానికి అప్పుడప్పుడు భక్తులు కూడా సహకరిస్తుంటారని, భక్తుల సహకారంతో ఈ మహా కార్యాన్ని నిరంతరం కొనసాగిస్తామని శివ సాయి దత్తు, స్వాతి దత్తు ప్రకటించారు.

## అల్లిపూర్‌లో కళ్యాణ మండపం నిర్మాణానికి నిధుల కోసం వినతి



రాయికల్ మే 28 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కళ్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో పద్మశాలి సంఘానికి సంబంధించిన వివాహాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కళ్యాణ మండప నిర్మాణం జరిగితే గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమస్యను సానుకూలంగా పరిశీలించి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో మిన్నంటిన బక్రీద్ సంబరాలు





- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు
- త్యాగానికి ప్రతీకగా నిలిచిన ఈద్-ఉల్-అజ్హా పర్వదినం
- హజరత్ మురద్ అలీ షా ఈద్గా' వద్ద ముస్లిం సోదరుల మహా నమాజ్
- మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు
- ఏసీపీ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత
- ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు

**నగర నిజం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, మే 28 :** త్యాగానికి, భక్తికి, దైవచింతనకు అత్యున్నత ప్రతీకగా నిలిచే 'బక్రీద్' (ఈద్-ఉల్-అజ్హా) పండుగ వేడుకలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణ పరిధిలో గురువారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహాల మధ్య ప్రారంభమయ్యాయి. కులమతాలకు అతీతంగా, మతసామరస్యం ఉట్టిపడేలా జరిగిన ఈ వేడుకల్లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని చారిత్రాత్మక హజరత్ మురద్ అలీ షా ఈద్గా మైదానం భక్తుల రాకతో జనసందోహంగా మారింది. ఉదయాన్నే సాంప్రదాయ దుస్తులు ధరించిన ముస్లిం సోదరులు ఈద్గా వైపు అడుగులు వేయడంతో పట్టణ వీధులన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. గురువారం ఉదయం ముహూర్తం ఖరారు కావడంతో, పటాన్‌చెరు మరియు దాని పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది ముస్లిం భక్తులు హజరత్ మురద్ అలీ షా ఈద్గాకు చేరుకున్నారు. ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో భక్తులంతా క్రమశిక్షణతో వరుసల్లో నిలబడి పవిత్ర నమాజ్ చేశారు. అల్లాహ్ కరుణాకటాక్షాలు మానవాళిపై ఉండాలని, దేశం సుభిక్షంగా ఉండాలని, కరవు కాటకాలు తొలగిపోవాలని ఈ సందర్భంగా ప్రత్యేక దుఆ (ప్రార్థన) చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు కౌగిలించుకుని 'ఈద్ ముబారక్' అంటూ ప్రేమపూర్వకంగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దలు చిన్న పిల్లలకు 'ఈదీ' (కానుకలు) ఇచ్చి ఆశీర్వదించారు. పటాన్‌చెరులో ఎల్లప్పుడూ మతసామరస్యం విలసిల్లుతుందనే విషయాన్ని ఈ వేడుకలు మరోసారి నిరూపించాయి. ప్రార్థనలు ముగిసిన వెంటనే ముస్లిం సోదరులను కలిసి పండుగ అభినందనలు తెలపడానికి బి ఆర్ ఎస్ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు ఈద్గా వద్దకు తరలివచ్చారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూధన్ రెడ్డి, సామాజిక సేవా రంగంలో గుర్తింపు పొందిన ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్, మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయికాడి విజయ్ కుమార్ లు ఈద్గాలో ప్రత్యేక పూజలు అనంతరం వారు ముస్లిం మత పెద్దలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ కేవలం జరుపుకునే వేడుక కాదు, అది త్యాగానికి మరియు సమానత్వానికి సందేశం. సమాజంలో సోదరభావం, శాంతి, మరియు సౌభ్రాతృత్వాలు మరింతగా విలసిల్లాలనీ అందరూ సఖ్యతతో మెలిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందనీ పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించామన్నారు. వేలాది మంది ముస్లిం సోదరులు ఒకే చోట గుమికూడే ప్రార్థనలు జరుపుకునే వారికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. సంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పటాన్‌చెరు ఏసీపీ శ్రీనివాస్ కుమార్ స్వయంగా ఈద్గా పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈద్గా మైదానం పరిసరాల్లో పోలీసులు నిరంతరం నిఘా ఉంచారు. పటాన్‌చెరు సీఐ వినాయక రెడ్డి మరియు రాజుయాదవ్ ల ఆధ్వర్యంలో భారీగా పోలీస్ బలగాలను, హోంగార్డులను మోహరించారు. ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారు అన్ని చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణే లక్ష్యంగా ప్రత్యేక చర్యలుజాతీయ రహదారికి సమీపంలో ఉండే పటాన్‌చెరు ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ముందస్తు ప్రణాళికను అమలు చేసింది. ట్రాఫిక్ సీఐ అశోక్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ఉదయం నుంచే రంగంలోకి దిగారు. ఈద్గా వైపు వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. పోలీసుల సమయస్ఫూర్తి వల్ల భక్తులు ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా సురక్షితంగా ప్రార్థనలు ముగించుకుని ఇళ్లకు చేరుకున్నారు. పండుగ శోభతో కళకళలాడిన పటాన్‌చెరునమాజ్ కార్యక్రమాలు ముగిసిన అనంతరం పట్టణంలో బక్రీద్ సంబరాలు ఇళ్ల వద్దకు చేరాయి. సాంప్రదాయ పద్ధతిలో 'కుర్బానీ' (త్యాగం) ఇచ్చే ప్రక్రియను ముస్లింలు ప్రారంభించారు. బంధుమిత్రులను ఇళ్లకు ఆహ్వానించి ప్రత్యేక విందులు ఇచ్చారు. ఈ వేడుకల్లో ముస్లిం మత పెద్దలతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు పట్టణ ప్రజలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని, పటాన్‌చెరులో పండుగ శోభను మిన్నంటేలా చేశారు.







## చెరుకు రమేష్‌కు ప్రతిష్టాత్మక "గౌతమ బుద్ధ సేవ రత్నం అవార్డు" ప్రదానం






**హైదరాబాద్,మే 28** తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయమండలి, సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ మరియు నేషనల్ ఆంటీ క్రైమ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ కు ప్రతిష్టాత్మక "గౌతమ బుద్ధ సేవ రత్నం అవార్డు"ను రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమం లో ఘనంగా అందించడం జరిగింది. సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చెరుకు రమేష్ మాట్లాడుతూ "ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. గౌతమ బుద్ధుడు చూపిన సమతా, కరుణ మార్గంలో సామాజిక న్యాయం కోసం మరింత కృషి చేస్తాను" అని తెలిపారు- "సామాజిక సేవలో విశేష కృషి చేసిన వారికి జాతీయ స్థాయిలో ఇచ్చే గౌరవం ఈ అవార్డు.

## పేద విద్యార్థిని వైద్యానికి వెస్సో సహాయం

9 Years of TRUST · VESSO TRUST · CERTIFIED ISO 9001 CERTIFIED

**హైద్రాబాద్ మే 28 :**ఖమ్మం నివాసి విద్యార్థిని కన్నెకంటి పవిత్ర (20) గత ఆరు నెలలుగా అప్లాస్టిక్ అనీమియా అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం అత్యవసరం గా బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది! ఈ శస్త్ర చికిత్స ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్నప్పటికీ ఆమె తల్లిదండ్రులలో ఎవరి బోన్ మారో మ్యాచ్ కావడం లేదు. రక్త సంబంధం లేని దాత బోన్ మారో పవిత్ర కు ట్రాన్స్ ప్లాంట్ చేయగలమని డాక్టర్లు చెప్పారు. మొత్తం మీద, 6 లక్షల వరకు అదనంగా ఖర్చు వారు భరించవలసి వస్తున్నది! ప్రస్తుతం ఆమె హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతోంది. పవిత్ర బీ.టెక్ మూడవ సంవత్సరం చదువుతోంది. ఆమె తండ్రి కన్నెకంటి గోవిందాచారి వృత్తి రీత్యా కార్పెంటర్ అయినందున స్వల్ప దినసరి ఆదాయంతో భార్య, ఇద్దరు కూతుర్లతో కూడిన కుటుంబాన్ని పోషించడం ఆయనకు కష్టంగా ఉంది. ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండటంతో, కుమార్తె ప్రాణాలను కాపాడుకొనేందుకు అవసరమైన చికిత్స ఖర్చులను భరించలేని పరిస్థితిలో ఉన్నారు! వెస్సో సేవల గురించి తెలుసుకున్న కుటుంబ సభ్యులు, పవిత్రకు అత్యవసరంగా బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించేందుకు ఆర్థిక సహాయం అందించమని వెస్సో ట్రస్ట్‌ను అభ్యర్థించారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో పవిత్రకు 50 వేల రూపాయలు అందజేశారు.

# కమ్యూనిటీ హాల్‌ను మీసేవా కార్యాలయంగా మార్చొద్దంటూ కాలనీవాసుల ఆందోళన

- ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. అధికారులతో చర్చించి హామీ



**ఎల్‌బి నగర్, మే 28 (నగర నిజం):** చైతన్యపురి డివిజన్ పరిధిలోని వికాస్ నగర్ కాలనీలో ఉన్న మీ సేవ భవనాన్ని పోలీస్ స్టేషన్ కోసం, అలాగే న్యూ దిల్‌సుఖ్‌నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను మీసేవా కార్యాలయంగా ఉపయోగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు ఎల్‌బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాలనీకి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. అనంతరం జీహెచ్ఎంసీ డీసీ శ్రీనివాస్‌ను పిలిపించి, న్యూ దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ మీసేవా కార్యాలయానికి ఇవ్వబోమని స్పష్టం చేశారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జోనల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. అనంతరం మీసేవా, వార్డ్ ఆఫీస్ వద్దకు వెళ్లి తాళం వేయడం జరిగింది. మీసేవా కమిషనర్ రవికిరణ్‌తో కూడా ఎమ్మెల్యే మాట్లాడి కాలనీవాసుల ఆందోళనలను వివరించి వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, న్యూ దిల్‌సుఖ్‌నగర్ కాలనీవాసులు సుష్మిత, రోజా పద్మిని, భవాని నగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వికాస్ నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటేష్, శోభారాణి, పవన్ సంతోష్, తులసి కృష్ణ, గట్టు శ్రీను, రమణారెడ్డి, జలంధర్, కిరణ్, నరేష్, శ్రీధర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



- పనామా వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు



**ఎల్‌బి నగర్, మే 28 (నగర నిజం):** పద్మశ్రీ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా ఎల్‌బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం పనామా వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ రంగంలో అగ్రనటుడిగా, రాజకీయాల్లో ప్రజానాయకుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సేవ పట్ల ఎన్టీఆర్‌కు ఉన్న అంకితభావం భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, వివిధ డివిజన్ల పార్టీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

## దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా ఫ్యూచర్ సిటీ

- మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు



**హైద్రాబాద్ మే 28 :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచేవిధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను మంత్రులు పరిశీలించారు.అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి : ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందని తెలిపారు. విద్య,నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతుందని పేర్కొన్నారు. నగర అభివృద్ధి పనులకు మరింత వేగం : ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని అన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. దేశంలోనే అత్యుత్తమ మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానం, సుస్థిర అభివృద్ధి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు."లక్షలాది మందికి ఉపాధి, వారికి ఉద్యోగ భద్రత కల్పించే ఒక మంచి ఆలోచనతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ప్రపంచంలో ఏ దేశానికి ఏ రాష్ట్రానికి రాని ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రివర్గానికి వచ్చింది. సీఎం, మంత్రివర్గ కలిసి చేస్తున్న ఈ మంచి కార్యక్రమానికి ప్రతిపక్షాలు కూడా సహకరిస్తాయని అనుకుంటున్నాం. మరింత ఉత్సాహంతో పని చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికం కానుంది. ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందన్నారు."అత్యుత్తమ సాంకేతికతతో రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీని నిర్మిస్తోంది. గ్లోబల్ ప్రజెన్స్ ఉన్న కార్యాలయాలు కూడా ఫ్యూచర్ సిటీ నుంచే నడపాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నాం. బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, కేటీఆర్?లు ఏదిపడితే అది మాట్లాడతారు. హైదరాబాద్? బ్రాండ్ ఇమేజ్?ను చెడగొట్టే ప్రయత్నం ఎవరూ చేసిన ఊరుకునేది లేదు. మీరు ప్రయత్నం చేస్తూనే ఉండండి. మేము మా పనితనం చూపిస్తూనే ఉంటామన్నారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే

- **ప్రశిక్షణ తరగతుల్లో ఎన్. రాంచందర్ రావు ధీమా**
- **దేశవ్యాప్తంగా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు దిశగా అడుగులు - స్వాగతించిన ముస్లిం మహిళలు.**
- **ఓట్ల రాజకీయం కోసమే 'ఎస్ఐఆర్' పై కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల దుష్ప్రచారం.**
- **రైతుల పక్షాన నిలబడేది బిజెపినే.. ధాన్యం చివరి గింజ కొనేవరకు పోరాటం ఆగేది లేదు.**
- **క్యాడర్ బేస్ పార్టీ నుండి మాస్ బేస్ పార్టీగా బిజెపి ప్రస్థానం - యువత, మహిళలు బిజెపి వైపు చూస్తున్నారు.**



**రంగారెడ్డి జిల్లా మే 28 ,:** మోయినాబాద్‌లో నిర్వహించిన "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ్ మహాభియాన్" రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రశిక్షణా తరగతుల్లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలంతో పాటు పార్టీ సిద్ధాంతాలు, విధానాలపై కార్యకర్తలకు పూర్తి అవగాహన కల్పించడానికే ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

### మహిళల, పిల్లల హక్కుల కోసమే 'యూనిఫామ్ సివిల్ కోడ్'

బిజెపి సిద్ధాంతంలో, మేనిఫెస్టోలో భాగమైన ఆర్టికల్ 370 రద్దును ఏ విధంగా సాధించామో, అదే విధంగా దేశానికి యూనిఫామ్ సివిల్ కోడ్ కూడా అంతే అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉత్తరాఖండ్, గోవా, అస్సాం రాష్ట్రాలు ఈ చట్టాన్ని తీసుకొచ్చాయని.. అస్సాం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రశంసనీయమని కొనియాడారు. అంటే ఏదో ఒక మతానికి వ్యతిరేకం కాదు. దీనివల్ల దేశంలోని మహిళలకు, చిన్న పిల్లలకు చట్టబద్ధమైన ఆస్తి హక్కులు, అడాప్షన్ హక్కులు లభిస్తాయి. షెడ్యూల్డ్ తెగల సంస్కృతీ, సాంప్రదాయాలకు మినహాయింపు ఇస్తూ.. దేశంలోని మిగతా అందరికీ ఒకే సివిల్ చట్టం వర్తిస్తుంది. ట్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళలకు న్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ గారిని దేశవ్యాప్తంగా మహిళలు స్వాగతిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.ఓటర్ల జాబితా ప్రక్షాళన పై సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పును భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోందని రాంచందర్ రావు గారు తెలిపారు. దొంగ ఓటర్లు, చనిపోయిన వారి ఓట్లను తొలగించేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 10 సార్లు ఈ ప్రక్షాళన జరిగినా మాట్లాడని వారు.. ఇప్పుడు ఓటమి భయంతోనే ఈవీఎంలపై, ఎస్ఐఆర్‌లపై సాకులు వెతుకుతున్నారని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మెంటాలిటీ ఒకటేనని, యువతను రెచ్చగొట్టి రైల్వే స్టేషన్లు, ఆఫీసులు తగలబెట్టించేటువంటి విచ్ఛిన్నకర శక్తులకు ఇరు పార్టీల నేతలు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులు, యువత భవిష్యత్తుతో ఆడుకుంటోందని విమర్శించారు. రైతులకు ఇస్తామన్న రూ. 15,000 రైతు భరోసా ఇప్పటివరకు సరిగ్గా ఇవ్వలేదని, ఒకటో తేదీన జీతాలు ఇస్తామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఉద్యోగులకు, రిటైర్డ్ సిబ్బందికి పెన్షన్లు, బెనిఫిట్స్ ఇవ్వలేని చేతగాని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు అనేక చోట్ల కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధాన్యం, మక్కలు, జొన్నలు తడిసి ముద్దయ్యాయని, కొనే నాథుడు లేక రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "చివరి గింజ వరకు కొంటామని" చెప్పి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, తన చేతగానితనాన్ని కేంద్రం మీదకు నెడుతోందని విమర్శించారు. రైతుల హక్కుల కోసం బిజెపి చేపట్టిన 'రైతు గోస - బిజెపి భరోసా' యాత్ర నిర్మల్ (సారంగపూర్) తో ముగిసినా.. రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం ఆగదని హెచ్చరించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి, హౌస్ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ప్రధాని నరేంద్ర మోదీ గారు ఈ దేశంలో అవినీతి రహిత, ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ సరికొత్త రికార్డు సృష్టించారని కొనియాడారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. భారతదేశం ఆర్థికంగా దూసుకుపోతూ త్వరలోనే మూడో స్థానానికి చేరబోతుందని, మోదీ గారి దార్శనికతతో 'వికసిత్ భారత్' సాధించి ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు కేంద్రం గత 12 ఏళ్లలో సుమారు రూ. 13 లక్షల కోట్లు కేటాయించిందని.. ప్రతినెలా 5 కిలోల ఉచిత బియ్యం, జాతీయ రహదారులు, ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బీబీనగర్ ఎయిమ్స్, వరంగల్-ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ, జన్ ధన్ ఖాతాలు ఇవన్నీ మోదీ గారి వల్లే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు.కార్యకర్తల శ్రమ, త్యాగాలు, ఎందరో సీనియర్ నాయకుల త్యాగాలతో నిర్మితమైన బిజెపి.. క్రమశిక్షణ గల 'క్యాడర్ బేస్' పార్టీ నుండి నేడు ప్రజల్లోకి దూసుకెళ్లి 'మాస్ బేస్' పార్టీగా అవతరిస్తోందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్ల విసిగిపోయిన యువత, మహిళలు, ఐటీ ఉద్యోగులు, విద్యావంతులు ఒక కొత్త రాజకీయ మార్పును కోరుకుంటున్నారని, ఆ నమ్మకమే బిజెపి అని తెలిపారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, ఇక్కడ కూడా "డబుల్ ఇంజన్ సర్కార్" ఏర్పాటు కోసం రంగారెడ్డి జిల్లా నుంచే కార్యకర్తలంతా విభేదాలు పక్కనపెట్టి, సమన్వయంతో ఒక బృహత్తర లక్ష్యంతో కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులను కోరుతూ.. "భారత్ మాతా కీ జై", "జై శ్రీరామ్" నినాదాలతో ప్రసంగాన్ని ముగించారు.

# దోబీఘాట్ అభివృద్ధి కోసం కృషి చేస్తాం



- **జాలిగం రాకేష్**
- **గాంధీ వాషింగ్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులతో సమావేశం... ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**కుత్బుల్లాపూర్, మే 28 (నగర నిజం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉమ్మడి చింతల్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌లో ఉన్న గాంధీ వాషింగ్ కోఆపరేటివ్ సొసైటీ దోబీ ఘాట్‌ను దీ=ా పార్టీ యువ నాయకులు, ఉద్యమకారులు జాలిగం రాకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ వెలసిన శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన అనంతరం సొసైటీ సభ్యులతో కలిసి సమావేశమై వారి సమస్యలు, అవసరాలు మరియు సొసైటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.దోబీ ఘాట్‌ను పరిశీలించిన జాలిగం రాకేష్ అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకుని సభ్యుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వృత్తి ఆధారంగా జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా దోబీ ఘాట్‌లో మౌలిక వసతుల కొరత, నీటి సమస్య, విద్యుత్ అంతరాయాలు, పారిశుద్ధ్య సమస్యలు మరియు వృత్తి నిర్వహణకు అవసరమైన సదుపాయాలపై వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యుల సమస్యలను ఓపికగా విన్న జాలిగం రాకేష్ వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాలు తెలుసుకోవడం ప్రజా నాయకుడి బాధ్యత అని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. దోబీ వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మరింత ప్రోత్సాహం, ఆధునిక సదుపాయాలు అందాల్సిన అవసరం ఉందన్నారు.







# విత్తనాల కొనుగోలులో అప్రమత్తతే రైతుకు రక్షణ..

- **నాణ్యత, బిల్లులు తప్పనిసరి**
- **రైతులకు మేడ్చల్ వ్యవసాయ అధికారి మాధవరెడ్డి సూచన**

**మేడ్చల్, మే 28 (నగర నిజం):** విత్తనాల కొనుగోలు సమయంలో రైతులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, సరైన నాణ్యత గల విత్తనాల ఎంపికే పంట దిగుబడికి కీలకమని వ్యవసాయ శాఖ అధికారి మాధవరెడ్డి స్పష్టం చేశారు. రైతులు ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ ధరల మోసాలకు లోనవకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.

### నాణ్యత లేని విత్తనాలతో భారీ నష్టం:

నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాల వాడకం వల్ల మొలక శాతం తగ్గిపోవడం, పంట ఎదుగుదల సరిగా లేకపోవడం, చివరికి దిగుబడి భారీగా పడిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయని ఆయన తెలిపారు. ఒక్కసారి పంట నష్టపోతే రైతు పెట్టుబడి మొత్తం వృథా అయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.



### బిల్లులు తప్పనిసరిగా భద్రపరచాలి:

విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రైతులు తప్పనిసరిగా రసీదు (బిల్) తీసుకోవాలని సూచించారు. బిల్లులో విత్తన రకం, కంపెనీ పేరు, బ్యాచ్ నంబర్, తయారీ తేదీ, ధర వంటి వివరాలు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు ఈ బిల్ ముఖ్య ఆధారంగా ఉపయోగపడుతుందని చెప్పారు.

### ప్రభుత్వ గుర్తింపు కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలి:

ప్రైవేట్ వ్యక్తులు, అనధికార విక్రేతల వద్ద విత్తనాలు కొనుగోలు చేయకూడదని ఆయన హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అనుమతి పొందిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయడం ద్వారా నాణ్యతను నిర్ధారించుకోవచ్చని తెలిపారు.

### ముందస్తు జాగ్రత్తలతోనే మంచి దిగుబడి:

పంట రకం ఎంపికలో కూడా రైతులు జాగ్రత్తగా ఉండాలని, భూమి స్వభావం, వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను పరిశీలించి సరైన విత్తనాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. అవసరమైతే స్థానిక వ్యవసాయ అధికారుల సలహా తీసుకోవాలని పేర్కొన్నారు.

### ఫిర్యాదు వ్యవస్థపై అవగాహన:

ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినా లేదా అనుమానం వచ్చినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని మాధవరెడ్డి తెలిపారు. దీంతో తక్షణ చర్యలు తీసుకుని ఇతర రైతులను నష్టాల నుంచి కాపాడవచ్చని చెప్పారు.రైతులు ఈ సూచనలు పాటిస్తే పెట్టుబడికి తగిన ఫలితం పొందడంతో పాటు పంట దిగుబడి మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## చెరుకు రమేష్ కు ప్రతిష్టాత్మక "గౌతమ బుద్ధ సేవ రత్నం అవార్డు" ప్రదానం

**హైదరాబాద్,మే 28** తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయమండలి, సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ మరియు నేషనల్ ఆంటీ క్రైమ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ కు ప్రతిష్టాత్మక "గౌతమ బుద్ధ సేవ రత్నం అవార్డు"ను రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమం లో ఘనంగా అందించడం జరిగింది. సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషిని




గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చెరుకు రమేష్ మాట్లాడుతూ "ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. గౌతమ బుద్ధుడు చూపిన సమతా, కరుణ మార్గంలో సామాజిక న్యాయం కోసం మరింత కృషి చేస్తాను" అని తెలిపారు- "సామాజిక సేవలో విశేష కృషి చేసిన వారికి జాతీయ స్థాయిలో ఇచ్చే గౌరవం ఈ అవార్డు.

# శంషాబాద్ విమానాశ్రయంలో మెరిసిన మిస్సెస్ ఇండియా ఆశాదీపిక










- **బెంగళూరు నుండి హైదరాబాద్ చేరుకున్న మిస్సెస్ ఇండియా విన్నర్ ఆశా దీపిక**
- **శంషాబాద్ విమానాశ్రయంలో మిస్సెస్ ఇండియాకు ఘనంగా స్వాగతం పలికిన అభిమానులు, కుటుంబ సభ్యులు**
- **ఆశా దీపిక స్వస్థలం ఏపీలోని తెనాలి**

**రాజేంద్రనగర్, మే 28 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మిస్సెస్ ఇండియా విన్నర్, తెలుగు తేజం ఆశా దీపిక తలుక్కున మెరిసింది. బెంగళూరు వేదికగా జరిగిన మిస్సెస్ ఇండియా పోటీల్లో అందాల కిరీటాన్ని సొంతం చేసుకున్న హైదరాబాదీ యువతి ఆశా దీపిక గురువారం నాడు బెంగళూరు నుండి హైదరాబాద్ చేరుకున్నారు. ఈ మేరకు శంషాబాద్ విమానాశ్రయంలో ఆమెకు అభిమానులతో పాటు కుటుంబ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. మరోవైపు మిస్సెస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకున్న తెలుగు తేజంతో ఫోటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎయిర్ పోర్ట్ లో అభిమానులు ఎగబడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తెనాలి ప్రాంతానికి చెందిన ఆశా దీపిక..... పుట్టింది తెనాలి లోనే అయినప్పటికీ హైదరాబాద్ లోనే తిరిగి పెద్దయ్యారు. బాల్య దశ నుండి పై చదువుల వరకు ఇక్కడే తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం అమెరికా బాట పట్టిన ఆశా దీపిక.... మోడలింగ్ రంగంలో అడుగు పెట్టారు. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీలో వర్క్ చేస్తున్న ఆశా దీపిక.... మోడలింగ్ రంగంపై మక్కువతో అమెరికా నుండి ఇటీవల హైదరాబాద్ కు వచ్చారు. ఈ తరుణంలో బెంగళూరు వేదికగా నిర్వహించిన మిస్సెస్ ఇండియా అందాల పోటీలకు ఆశా దీపిక ఎంపికయ్యారు. అయితే ఇండియా తరపున ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి ఈ పోటీలకు ఎంపికైన ఏకైక మహిళ ఆశా దీపిక కావడం విశేషం. ఈ మేరకు బెంగళూరు లోని పెదర్ లైట్ హోటల్ వేదికగా నిర్వహించిన మిస్సెస్ ఇండియా పోటీలకు దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాలకు చెందిన మహిళా మణులు పోటీపడ్డారు. అయితే అదృష్టం మన తెలుగు అమ్మాయి ఆశా దీపిక ను వరించింది. ఈ నేపథ్యంలో ఉత్కంఠ భరితంగా సాగిన పోటీల్లో ఆశా దీపిక మిస్సెస్ ఇండియా గా ఎంపికై చరిత్ర సృష్టించారు. ఈ నేపథ్యంలో బెంగళూరు తలపై విజయ కిరీటం పెట్టుకొని గురువారం నాడు హైదరాబాద్ లో అడుగుపెట్టారు. ఈ మేరకు హైదరాబాద్ కు చేరుకున్న ఆశా దీపికకు.... శంషాబాద్ విమానాశ్రయంలో అభిమానుల తో పాటు ఆమె కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడిన ఆశా దీపిక....ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన తాను మిస్సెస్ ఇండియా అవార్డు గెలుచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీలో వర్క్ చేస్తున్న తాను...మోడలింగ్ చేయడానికి గాను ఇండియాకు వచ్చినట్లు వెల్లడించారు. ఏఐ టెక్నాలజీ లో పనిచేస్తున్న తాను అన్ని రాష్ట్రాల్లో పనిచేయాలనేది తన కోరిక అని ప్రకటించారు. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో ఒక ప్రాజెక్టు చేయడానికి తాను అంగీకారం తెలిపినట్లు వివరించారు. తాను పుట్టింది తెనాలిలో అయినప్పటికీ పక్క హైదరాబాదీనని గర్వంగా ప్రకటించారు ఆశా దీపిక. యూనిటీ ఆర్గనైజేషన్ ద్వారా బాబోయ్ సెప్టెంబర్ మాసంలో జరగనున్న మిస్సెస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనడానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ప్రపంచ స్థాయిలో భారతదేశానికి మంచి గుర్తింపు తేవాలన్నదే తన ధ్యేయమని ఆశా దీపిక వివరించారు.

## జూన్ 3న గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం

**హైదరాబాద్, మే 28:** గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ(జీహెచ్ జే ఎంఏసీ హెచ్ సీ) సర్వసభ్య సమావేశం జూన్ 3వ తేదీ ఉదయం 10 గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయగానసభ లో జరుగుతుందని సొసైటీ అధ్యక్ష, కార్యద ర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్‌లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేందుకు ఇటీవల ప్రక్రియను ప్రారంభించిన సంద ర్భంలో జరుగుతున్న ఈ సర్వసభ్య సమావేశం అత్యంత కీలకమైనదని, సొసైటీ సభ్యులందరు ఈ సమావేశాని కితప్పనిసరిగా హాజరుకావాలని వారు ఒక ప్రకటనలో కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలో పని చేస్తున్న దాదాపు 1350 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని,వీరిలో అత్యధిక శాతం జర్నలిస్టులు ఇరవై నుంచి 30 ఏళ్ళ సీనియారిటీ కలిగి ఉన్నారని పేర్కొన్నారు. 2008 నుంచి ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉండి ఇళ్ళస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, కొంతమంది సీనియర్ పాత్రికేయులు ఇళ్ళస్థలాలు పొందకుండానే చనిపోయారని వారు తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జూన్ 3న జరిగే సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఇళ్ళస్థలాల సమస్య పై చర్చించి ఇళ్ళస్థలాల సాధనకు కార్యాచరణను రూపొందిస్తామని, ఇందుకోసం సీనియర్ సభ్యులతో కమిటీ వేస్తామని వారు పేర్కొన్నారు.

## బక్రీద్ పర్వదిన సందర్భంగా మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

- **సోదరభావం, సామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ**



**హయత్ నగర్, మే 28 (నగర నిజం):** పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని అబ్దుల్లాపూర్ మెట్ మండలం మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్‌ను వారి క్యాంపు కార్యాలయంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుర్ర లింగం గౌడ్, మందుగుల రమేష్ గౌడ్, కాకి గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. బక్రీద్ పండుగ త్యాగానికి, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో ప్రేమ, ఐక్యత మరింత పెరగాలని నాయకులు ఆకాంక్షించారు. అందరూ సుఖశాంతులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వజీర్ ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కారం

**ఎల్.బి నగర్, మే 28 (నగర నిజం):** రాష్ట్ర టీపీసీసీ కో-కన్వీనర్, మాజీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, కర్మన్‌ఘాట్ శ్రీ ధ్యాన ఆంజనేయ టెంపుల్ ధర్మకర్త పూల నాగరాజు, చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ పాల్గొని కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వజీర్ ప్రకాష్ గౌడ్ ప్రజాసేవలో మరింత ఉన్నత




స్థానాలను అధిరోహించాలని, రాబోయే రోజుల్లో మరిన్ని కీలక పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని మనసారా భగవంతుణ్ణి ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ రికార్డు గుర్తింపుతో పాటు అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న బి.రాజ్‌కుమార్

**ఇబ్రహీంపట్నం, మే 27 ( నగరనిజం ) :** సామాజిక సేవా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బి.రాజ్‌కుమార్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు “అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు--2026” ప్రదానం చేశారు. కళానిలయం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ అబిడ్స్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్‌లో నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో ఒకే వేదికపై 135 మంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించిన సందర్భంగా ఏర్పాటుచేసిన విశేష కార్యక్రమానికి రాజ్‌కుమార్ అందించిన సేవలను గుర్తిస్తూ గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం సర్టిఫికేట్‌ను అందజేసింది. ఈ




సందర్భంగా రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డు స్థాయిలో గుర్తింపు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ... తనకు లభించిన ఈ గౌరవాలు సమాజ సేవకు మరింత ప్రేరణనిస్తాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తూ సామాజిక అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, సాంస్కృతిక రంగ ప్రముఖులు పాల్గొని బి.రాజ్‌కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కాగా, రాజ్‌కుమార్ కుమారుడు, ఎన్ఎస్‌యూఐ నాయకుడు బి.వినయ్ కుమార్ కూడా అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ప్రదానం చేసిన “అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు--2026” అందుకోవడం విశేషం. తండ్రి, కుమారుడు ఒకే కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు, ప్రశంస పత్రాలు మరిన్ని అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు.




## కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా

**బెంగళూరు మే 28.:**కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. ఉపముఖ్యమంత్రి ఊఖ శివకుమార్‌తో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లిన సిద్ధరామయ్య తన రాజీనామాను సమర్పించారు. ప్రస్తుతం గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ బెంగళూరులో లేనందున గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్ రాజీనామా పత్రాన్ని స్వీకరించారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం తన స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌కు గవర్నర్ వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత సిద్ధరామయ్య రాజీనామాపై నిర్ణయం తీసుకుంటారు. తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సిద్ధరామయ్య కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు తాను రాజీనామా చేసినట్లు ప్రకటిం చారు. గవర్నర్ బెంగళూరు తిరిగి వచ్చిన తర్వాత రాజీనామాపై నిర్ణయం తీసుకుంటా రని వెల్లడించారు.

### నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చాను సిద్ధరామయ్య

రాజీనామా సమర్పించిన అనంతరం మీడియా తో మాట్లాడుతూ సిద్ధరామయ్య భావోద్వేగానికి గురయ్యారు. తాను పొరపాటున రాజకీయా ల్లోకి వచ్చానని సిద్ధరామయ్య చెప్పారు. సీఎం అవుతానని కలలో కూడాఅనుకోలేదన్నారు. తన కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లో లేరని ఆయన వివరించారు. సామాజిక న్యాయం, సమానత్వాన్ని నమ్ముతానని తెలిపారు. సమాజంలో అసమానతలు తొలగాలని కోరుకుంటానని వెల్లడించారు. అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నారు. తాను రాజ్యాంగాన్ని గౌరవిస్తానని చెప్పారు. “నేను ముఖ్యమంత్రి పదవికి రాజ్‌భవన్‌లో రాజీనామా సమర్పించాను. గవర్నర్ ప్రస్తుతం బెంగళూరులో లేరు . కాబట్టి, నా రాజీనామా



పత్రాన్ని వారి కార్యాలయంలో ఆయన కార్యదర్శికి అందజేశాను. ఆ తర్వాత వారు తీసుకునే నిర్ణయానికి సంబంధించిన విధానం వారి ఇష్టం. కానీ ఒకసారి ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన తర్వాత దాన్ని ఆమోదించి తదుపరి ముఖ్యమంత్రికి అవకాశం కల్పించడం వారి బాధ్యత. నా రాజీనామాను గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. మా పార్టీ (కాంగ్రెస్) 135ం1 స్థానాలను గెలుచుకుంది. దీనికి తోడు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా మా ప్రభుత్వానికి మద్దతు తెలిపారు. కాబట్టి మాకు సంపూర్ణ మెజారిటీ ఉంది. అందువల్ల రాజ్యాంగబద్ధంగా తదుపరి ముఖ్యమంత్రికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేయాలనుకుంటున్నాను. అధిష్ఠానం సూచనలతో రాజీనామా చేశాను. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు ధన్యవాదాలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవలందించే అవకాశం వచ్చింది. రాజ్యాంగమే మా ధర్మం ప్రజలే మా దేవుళ్లు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చాను. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. నా కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్ పార్టీలో చేరాను. పార్టీలో చేరినప్పటి నుంచి కాంగ్రెస్ నన్ను ఆదరించింది. సీఎంగా, ఎల్‌వోపీగా రెండుసార్లు సేవలందించాను. ఏడు కోట్ల కన్నడ ప్రజలకు సేవలందించాను. నేను రాజ్యాంగాన్ని గౌరవిస్తాను. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చే యత్నం చేశాను. మేనిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చాను. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారంటీలు నెరవేర్చాను. శాసనసభలో మాకు పూర్తి మెజారిటీ ఉంది. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. తలసరి ఆదాయంలో కర్ణాటక అగ్రస్థానంలో ఉంది. జీఎస్టీ వసూళ్లలో కర్ణాటక రెండో స్థానంలో ఉంది. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశం లేదు. రాజ్యసభకు వెళ్లాలని అధిష్ఠానం సూచించింది. రాజ్యసభకు వెళ్లబోనని హైకమాండ్‌కు చెప్పా. కర్ణాటకలో ఎమ్మెల్యేగానే కొనసాగుతా. రాజకీయాల్లో క్రియాశీలకంగానే ఉంటా. నా ఆదర్శాల విషయంలో ఎప్పుడూ రాజీపడను. తదుపరి ముఖ్యమంత్రిని శాసన పక్షం, హై కమాండ్? నిర్ణయిస్తుందన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## గ్రామాలలో ఘనంగా బక్రీద్ పండుగా సంబురాలు



**మోయినాబాద్, మే 28 (నగర నిజం):** త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంతోపాటు చిలుకూరు, హిమాయత్నగర్, అజీజ్నగర్, పెద్దమంగళారం, సురంగల్ తదితర గ్రామాల్లో ఉదయమే ఖుర్బాని ఇచ్చారు. అనంతరం ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంధి




**మోయినాబాద్, మే 28 (నగర నిజం):** మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని మొయినాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ గడ్డం లక్ష్మివెంకట్ రెడ్డి మరియు మొయినాబాద్ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ కరోల్లా శ్రీధర్ అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్లో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. ఎస్హెచ్జీ గ్రూపుల ద్వారా బ్యాంకు రుణాలను అందించి ఆర్థికంగా ఎదగడానికి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలకు మంచి క్వాలిటీ ఇందిరమ్మ చేరలు పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీధర్, నాయకులు గడ్డం వెంకట్రెడ్డి, విక్రంరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వజీర్ ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు






**ఎల్.బి నగర్, మే 28 (నగర నిజం):** కొత్తపేట మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు కళ్లెం సుజాత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవలో వజీర్ ప్రకాష్ గౌడ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని వజీర్ ప్రకాష్ గౌడ్కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇచ్చిన మాట నెరవేర్చిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

- రూ. 2.35కోట్లతో మంతట్టి-తాండూర్ బిటి రోడ్డులి
- యాబై ఏళ్ళ కల సాకరమైంది
- మంతట్టి గ్రామ కాంగ్రెస్ నాయకులు సురేష్ కుమార్..



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 28 ::: రూ. 2.35కోట్లతో మంతట్టి నుంచి తాండూర్ కి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారాలతో బిటి రోడ్డు వేయడం సంతోష కరమని.. యాభైల ఏళ్ళ కల సాకరమైందని వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతట్టి కాంగ్రెస్ నాయకులు సురేష్ కుమార్, గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ.. గత ఎన్నికల ప్రచారంలో భాగంగా మంతట్టి నుంచి తాండూర్ కి బిటి రోడ్డు కావాలని అడిగితే ఇచ్చిన మాట ప్రకారం.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రోడ్డు మంజూరు చేసి మాట నెరవేర్చారని గుర్తు చేశారు. అదేవిదంగా మంతట్టి నుంచి తాండూర్ కి కేవలం 8 కిలోమీటర్లు దూరం ఉందని.. తద్వారా రైతులకు, ప్రజలకు సమయ భారం తగ్గి ఎంతో మేలు జరిగిందని అన్నారు. మరోవైపు నారాయణ పూర్ చెరువు నుంచి ఈ రోడ్డు కోసం మొరం అందించిన ఆ గ్రామ సర్పంచ్, పెద్దలకు, రోడ్డు కోసం సహకరించిన మంతట్టి రైతులకు, కాంట్రాక్టర్ కి ధన్యవాదములు తెలియజేశారు. కాగా,.. నెలలోనే మంతట్టి – తాండూర్ బిటి రోడ్డును పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే వెంట ఉండి. ఖచ్చితంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మరిసారి గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.





## ఎవరెస్ట్... మృత్యుశిఖరంలా మారుతోంది..

- ఎవరెస్ట్‌పై 8,000 మీటర్లు దాటాక 'డెత్ జోన్' ప్రారంభం
- ఆక్సిజన్ కొరతతో మెదడు, ఊపిరితిత్తులు విఫలమయ్యే ప్రమాదం
- ఈ సీజన్‌లో ఇద్దరు భారతీయులతో సహా ఐదుగురి మృతి
- శిఖరంపై రద్దీ పెరగడం మరణాలకు మరో ప్రధాన కారణం
- ఎక్కడం కన్నా దిగడమే అత్యంత ప్రమాదకరమని నిపుణుల హెచ్చరిక

**హైదరాబాద్,నగర నిజం:** అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం చాలామందికి ఒక కల. కానీ ఆ కలను నిజం చేసుకునే ప్రయాణంలో ప్రాణాలకే ముప్పు తెచ్చే ఒక ప్రమాద కరమైన ప్రదేశం ఉంది. అదే 'డెత్ జోన్'. సముద్ర మట్టానికి 8,000 మీటర్ల (26,247 అడుగుల) ఎత్తు దాటిన తర్వాత మొదలయ్యే ఈ ప్రాంతంలో, ప్రాణవా యువు కొరతతో మానవ శరీరం నిమిషనిమిషానికీ క్షీణిం చడం మొదలవుతుంది. ఈ ఏడాది (2026) సీజన్‌లో ఇద్దరు భారతీయ పర్వతారోహకులతో సహా కనీసం ఐదుగురు ఇక్కడ ప్రాణాలు కోల్పోయారు.

### శరీరంపై తీవ్ర ప్రభావం

డెత్ జోన్‌లో గాలిలో ఆక్సిజన్ స్థాయి సముద్ర మట్టంతో పోలిస్తే కేవలం మూడో వంతు మాత్రమే ఉంటుంది. దీనివల్ల 'హైపోక్సియా' (ఆక్సిజన్ కొరత) ఏర్పడి, మొదట మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీంతో గందరగోళం, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, భ్రాంతులు కలగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. సప్లిమెంటరీ ఆక్సిజన్ లేకుండా శిఖరంపైకి చేరితే, కేవలం



4 నిమిషాల్లో స్పృహ కోల్పోయి, 6 నిమిషాల్లో మరణం సంభవిస్తుంది. దీంతోపాటు మెదడు వాపు (నాజుజు), ఊపిరితిత్తులలో నీరు చేరడం వంటి ప్రాణాంతక సమస్యలు కూడా తలెత్తుతాయి. శరీరం తనను తానే తినేస్తూ, కండరాలు బలహీనపడతాయి.

### పెరుగుతున్న రద్దీ.. ప్రాణాలకు ముప్పు

ఇటీవల కాలంలో ఎవరెస్ట్‌పై రద్దీ విపరీతంగా పెరిగిపోవడం మరణాలకు మరో ప్రధాన కారణంగా మారింది. ఈ సీజన్‌లో నేపాల్ వైపు నుంచి ఒకేరోజు 274 మంది శిఖరాన్ని చేరుకున్నారు. ఈ రద్దీ వల్ల ప్రమాదకరమైన హిల్లరీ స్టెప్ వంటి ప్రాంతాల్లో గంటల తరబడి నిల్చోవాల్సి వస్తోంది. మైనస్ 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో ఇలా నిరీక్షించడం వల్ల శరీరం చల్లబడిపోవడమే కాకుండా, వెంట తెచ్చుకున్న ఆక్సిజన్ నిల్వలు కూడా వేగంగా అయిపోతున్నాయి. ఎక్కడం కన్నా దిగడమే అత్యంత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శిఖరాన్ని చేరుకునేసరికే శక్తి మొత్తం అయిపోవడంతో, తిరుగు ప్రయాణంలో నీరసం, ఆక్సిజన్ కొరత కారణంగా చాలామంది కుప్పకూలుతున్నారు. ఈ ఏడాది మరణించిన ఇద్దరు భారతీయులు కూడా శిఖరాన్ని అధిరోహించి, కిందకు దిగివస్తుండగా ప్రాణాలు విడిచారు. డెత్ జోన్‌లో వీలైనంత తక్కువ సమయం గడపాలని, వాతావరణం అనుకూలించకపోతే వెనుదిరగాలని నిపుణులు సూచిస్తున్నారు.

## తెలంగాణకు చంద్రబాబు లాంటి నాయకుడి దిశానిర్దేశం అవసరం

- మహానాడులో జ్యోత్స్న
- తెలంగాణకు టీడీపీ అవసరం ఉందన్న మహిళా నాయకురాలు
- లోకేశ్ వంటి డైనమిక్ లీడర్ తెలంగాణకు కావాలని అభిప్రాయం



**హైదరాబాద్,నగర నిజం:** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు లాంటి నాయకుడి దిశానిర్దేశం అవసరమని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న అన్నారు. మహానాడు సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణకు టీడీపీ అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణకు నారా లోకేశ్ వంటి యంగ్ డైనమిక్ లీడర్ కావాలని అన్నారు. లోకేశ్ ఏపీ విద్యా శాఖ మంత్రిగా ఉన్నారని, కానీ తెలంగాణలో విద్యా శాఖకు ప్రత్యేక మంత్రి లేరని విమర్శించారు. తెలంగాణలో 22 ఏళ్లుగా టీడీపీ అధికారంలో లేకపోయినా తాము పార్టీని వీడకుండా జెండా పట్టుకుని నిలబడ్డామని పేర్కొన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. మహానాడులో భాగంగా తెలంగాణ విద్యాభివృద్ధి అనే తీర్మానాన్ని ఆమె ప్రవేశపెట్టారు. ప్రజలకు సామాజిక న్యాయాన్ని దివంగత ఎన్టీఆర్ కల్పిస్తే, ఆ తర్వాత చంద్రబాబు విస్తృత అవకాశాలు ఇచ్చారని పేర్కొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ : రిజ్వాన్

**ఇబ్రహీంపట్నం, మే 28 ( నగరనిజం ) :** మంచాల మండలం కాగజ్ ఘట్ గ్రామంలో ముస్లింలు గురువారం బక్రీద్ పండుగ నిర్వహించారు, ముస్లిం సోదరులు మసీదులో, ఈద్గాలలో ప్రార్థనలు చేపట్టారు, ముస్లిం మత పెద్దలు బక్రీద్ పండుగ ప్రత్యేకతను చదివి వినిపించారు, అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ముస్లింలు ఒకరికొకరు మాంసాహారాన్ని పంచి పెట్టుకున్నారు, ఈ సందర్భంగా గ్రామ 6వ వార్డు సభ్యులు సయ్యద్ రిజ్వాన్, ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. త్యాగంతో పాటు మనోవాంఛ, అసూయ, రాగద్వేషాలు, స్వార్థం విడిచిపెట్టి మానవతను వెదజల్లాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవం వంటివి పెంపొందించేందుకు పండుగలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న



వారికి సాయం చేయడం, భక్తి భావంతో అన్ని పంచుకోవడం వంటి ఎన్నో గొప్ప లక్షణాలను బక్రీద్ సూచిస్తుందని చెప్పారు. ముస్లిం సోదరులు ప్రవక్త శాంతి బోధనలను అనుసరించాలని సూచించారు. తోటి వారి పట్ల త్యాగం కరుణ సహనం ప్రదర్శించాలని సందేశాన్ని బక్రీద్ నుంచి నేర్చుకోవాలని పేర్కొన్నారు. బక్రీద్ వేడుకల్లో ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1 లక్ష వేతనంతో గొర్రెల కాపరి కోసం ఉద్యోగ ప్రకటన..

- 700 మందికి పైగా దరఖాస్తు
- గొర్రెలు కాయడానికి ఇద్దరు వ్యక్తులు కావాలని ప్రకటన

**హైదరాబాద్,నగర నిజం:** మంగోలియాకు దక్షిణాన ఉన్న మారుమూల, కఠినమైన గడ్డి మైదానాలలో పనిచేయడానికి గొర్రెల కాపరుల కోసం తాను ఇచ్చిన ఉద్యోగ ప్రకటన సామాజిక మాధ్యమాలలో ట్రెండింగ్ కావడం చూసి చైనాకు చెందిన వ్యవసాయ క్షేత్ర యజమాని జువో జియావోయాంగ్ ఆశ్చర్యపోయాడు. మంగోలియా సరిహద్దు ప్రాంతంలో గొర్రెలు కాయడానికి ఇద్దరు వ్యక్తులు కావాలని అతను చిన్న ప్రకటన ఇచ్చాడు. ఈ పోస్టు కొన్ని గంటల్లోనే 'వీబో'లో 5.9 కోట్ల వ్యూస్‌తో ట్రెండింగ్‌లో మొదటిస్థానంలోకి వచ్చింది. రెండు పోస్టుల కోసం 700 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. షాంఘై, చోంగ్‌కింగ్ వంటి నగరాలలోని వైట్ కాలర్ ఉద్యోగులతో పాటు చైనాలోని వివిధ ఫ్యాక్టరీల కార్మికులు, విశ్వవిద్యాలయ పట్టభద్రులు కూడా దరఖాస్తు చేసుకున్నవారిలో ఉన్నారు. అయితే ఈ ఉద్యోగానికి ప్రకటించిన వేతనం రూ.1 లక్షా 10 వేల రూపాయలు. చైనా ప్రైవేటు కంపెనీల యావరేజ్ శాలరీ సుమారు రూ.70 వేల కంటే ఇది చాలా ఎక్కువ. ఈ గొర్రెల కాపరికి పెద్ద మొత్తంలో వేతనంతో పాటు ఉచిత వసతి, ఉచిత గ్రాసరీ అందజేస్తారు. ఇది చైనా జాబ్ మార్కెట్‌లోని క్లిష్ట పరిస్థితులకు నిదర్శనమని చెబుతున్నారు. తన ఈ ప్రకటన ఇంత వైరల్ అవుతుందనుకోలేదని జువో అన్నాడు. దరఖాస్తు చేసుకున్న వారిలో పదోవంతు మంది అప్పుడే విశ్వవిద్యాలయ విద్యను పూర్తి చేసినవారు ఉన్నట్లు చెప్పారు. మరికొందరు అప్పుల్లో కూరుకుపోయినవారు ఉన్నారని పేర్కొన్నారు. అయితే ఈ ఉద్యోగం చేయడం అనుకున్నంత సులభం కాదు. వేసవిలో 4 వేల 900 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల గొర్రెలను మేపాల్సి ఉంటుంది.

# హైదరాబాద్ - భువనేశ్వర్ ఇండిగో విమానం వైజాగ్‌కు మళ్లింపు

**అర్ధరాత్రి వైజాగ్ నుండి తిరిగి హైదరాబాద్ చేరిన విమానం**
**భువనేశ్వర్ లో వాతావరణం అనుకూలించకపోవడంతో విమానాన్ని వైజాగ్ కు మళ్లింపు**
**అర్ధరాత్రి శంషాబాద్ నుండి మరోసారి భువనేశ్వర్ బయలుదేరిన విమానం**
**ఏం జరుగుతుందో తెలియక ప్రయాణికుల ఆందోళన**




రాజేంద్రనగర్, మే 28(నగరనిజం ప్రతినిధి)హైదరాబాద్ నుండి భువనేశ్వర్ వెళ్తున్న ఇండిగో విమానం హఠాత్తుగా వైజాగ్ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది.... ఆ తర్వాత అర్ధరాత్రి అదే విమానాన్ని వైజాగ్ నుండి తిరిగి హైదరాబాద్ కు మళ్లించారు. ఆ తర్వాత అర్ధరాత్రి విమానం శంషాబాద్ విమానాశ్రయం నుండి టేకాఫ్ తీసుకొని భువనేశ్వర్ కు బయలుదేరింది. దీంతో హైదరాబాద్ నుండి భువనేశ్వర్ వెళ్లేందుకు ఇండిగో విమానం ఎక్కిన ప్రయాణికులు....విమానం అటూ ఇటూ చక్కర్లు కొట్టడంతో ఏం జరుగుతుందో అర్థం కాక ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటన బుధవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... బుధవారం రాత్రి హైదరాబాద్ నుండి 183 ప్రయాణికులతో ఇండిగో విమానం (6 ఇ - 922) భువనేశ్వర్ కు బయలుదేరింది. అయితే హైదరాబాద్ నుండి బయలుదేరిన విమానం భువనేశ్వర్ లో వాతావరణం అనుకూలించకపోవడంతో వైజాగ్ విమానాశ్రయానికి దారి మళ్ళించి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అయితే భువనేశ్వర్ విమానాశ్రయంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో విమానాన్ని తిరిగి వైజాగ్ నుండి హైదరాబాద్ కు మళ్ళించారు. దీంతో భువనేశ్వర్ వెళ్లాల్సిన విమానం అటు వైజాగ్ ఇటు హైదరాబాద్ మధ్యన చక్కర్లు కొట్టడంతో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. అయితే వైజాగ్ నుండి హైదరాబాద్ తిరిగొచ్చిన ఇండిగో విమానం అర్ధరాత్రి 12:40 గంటలకు తిరిగి భువనేశ్వర్ కు బయలుదేరింది. దీంతో ప్రయాణికులు హమ్మయ్యా అంటూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు

**పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పంజుగుల శ్రీశైల రెడ్డి**





నగరనిజం తాండూర్ ప్రతినిధి మే 28 :బక్రీద్ పండుగ సందర్భంగా తాండూరు పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పంజుగుల శ్రీశైల రెడ్డి మరియు సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, సంతోష్ గౌడ్ తదితరులు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జావేద్, సురేష్ నాయక్, నాయకులు కరుణాకర్ పటేల్, అనిల్ బౌండ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా గణేష్ గుప్తా

**గణేష్ గుప్తాకు అభినందనలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నేతలు**






రాజేంద్రనగర్, మే 28(నగరనిజం ప్రతినిధి) రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రధాన అనుచరుడు ఆర్ గణేష్ గుప్తా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియమితులయ్యారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కోశాధికారిగా నియమితులైన గణేష్ గుప్తా కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘం నేతలు అభినందనలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన ఆర్ గణేష్ గుప్తా గతంలో శంషాబాద్ సర్పంచ్ గా 5 ఏళ్ల పాటు పదవి బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన సతీమణి రేఖ గణేష్ గుప్తా శంషాబాద్ సిట్టింగ్ కౌన్సిలర్ (మాజీ) గా కొనసాగుతున్నారు. అయితే త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కోసం ఆ సంఘం నేతలు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రధాన అనుచరుడిగా కొనసాగుతున్న ఆర్. గణేష్ గుప్తా ను ఆర్యవైశ్య మహాసభ కు కోశాధికారిగా ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నేతలు సోమ శ్రీనివాస్ గుప్తా, గౌత వివేకానంద గుప్త, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, సినీ నటుడు, ఆర్యవైశ్య సంఘం నేత నామా శివకుమార్ గుప్తా, కొత్త రాము గుప్తా తదితర నేతలు ఆర్ గణేష్ గుప్తాకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన నివాసానికి వెళ్లిన గౌత వివేకానంద గుప్త.... గణేష్ గుప్తాను సన్మానించి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.

# చారిత్రక అమ్మపల్లి ఆలయంలో చోరీ

**ఆలయంలోని హుండీ ని పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లిన దుండగులు**
**శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆలయ పూజారి**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**









రాజేంద్రనగర్, మే 28(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ వద్ద చారిత్రక అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో దొంగలు చోరీకి తెగబడ్డారు. అర్ధరాత్రి ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు...ఆలయంలోని హుండీని పగులగొట్టి అందులో ఉన్న నగదులు ఎత్తుకెళ్లారు. ఉదయం చోరీ విషయాన్ని గుర్తించిన ఆలయ పూజారి శంషాబాద్ పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం చోరీ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మండలం నర్కూడ పరిధిలోని చారిత్రక అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయ పూజారి రాత్రి 7 గంటల సమయంలో పూజా కార్యక్రమాలను ముగించుకున్న తర్వాత ఆలయానికి తాళాలు వేసి తన ఇంటికి వెళ్ళిపోయారు. అయితే మరుసటి రోజు ఉదయం ఆలయానికి చేరుకున్న పూజారి చేగోమ్మ సత్యనారాయణమూర్తి.... ఆలయం తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించారు. దీంతో ఆలయంలో చోరీ జరిగిందన్న విషయాన్ని గుర్తించిన పూజారి సత్యనారాయణమూర్తి.... వెంటనే ఈ విషయాన్ని శంషాబాద్ పోలీసులకు చేరవేశాడు. పూజారి ఇచ్చిన ఫిర్యాదు మనకు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు.... అమ్మపల్లి సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి దర్యాప్తు చేపట్టారు. అర్ధరాత్రి వేళ అమ్మపల్లి ఆలయం తాళాలు పగలగొట్టిలోపలికి చొరపడ్డ దుండగులు.... ఆలయంలోని ఉండిని ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. అయితే ఆలయం సమీపంలో హుండీ పగలగొట్టి ఉండడాన్ని గుర్తించిన పోలీసులు.... దుండగులు హుండీని పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లినట్లుగా గుర్తించారు. హుండీలో భక్తులు సమర్పించిన సుమారు 5 వేలకు పైగా నగదు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. చోరీకి పాల్పడ్డ దుండగుల ను త్వరలోనే పట్టుకుంటామని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు.

# ప్రోటీన్ వినియోగంపై ఆశీర్వాద్ దేశవ్యాప్త ప్రచారం







హైదరాబాద్ మే 28(నగరనిజం ప్రతినిధి) : భారతదేశములో ప్రోటీన్ వినియోగము గురించి సంభాషణలు పెరుగుతుండగా, అధిక ప్రోటీన్ ఉన్న ఆశీర్వాద్ ఆటా ఈ ఆవశ్యక పోషకాన్ని మరింత సులభంగా, అందుబాటులో ఉండే విధంగా మరియు రోజువారి అలవాటుగా చేస్తూ, దీనిని పొందే విషయములో దేశం ఆలోచనా విధానాన్ని మారుస్తోంది. రోజువారి భోజనములో ప్రోటీన్ తీసుకునే వీలు కలిగిస్తాము అనే తన వాగ్దానం ఆధారంగా, ఆశీర్వాద్ తన ప్రచారం "ఏం తినేషి వచ్చాడో?" ను ప్రారంభించి, పనితీరు, బలము మరియు రోజువారి శక్తి కొరకు విస్తృతంగా ఉపయోగించబడే భారతీయ వ్యక్తీకరణను ఒక శక్తివంతమైన సాంస్కృతిక సంకేతముగా మార్చిందిభారతదేశములో, క్రికెట్ మైదానములో కాని, ఇంట్లో కాని లేదా దైనందిన జీవితములో కాని అసాధారణ పనితీరు క్షణాలు తరచూ ఒక సుపరిచితమైన ప్రశ్నను ఎదుర్కొంటాయి: "ఏం తినేషి వచ్చాడో?"

ఈ ప్రచారముతో, ఆశీర్వాద్ ఈ ప్రశ్నకు ఒక కొత్త అర్థవంతమైన సమాధానాన్ని ఇస్తుంది.ఈ ప్రచారము యొక్క ముఖ్య ఉద్దేశము ఒక స్పష్టమైన అవగాహనపై ఆధారపడి ఉంది: శక్తి అనేది పెద్ద పెద్ద మార్పుల నుండి రాదు; అది రోజు మనం క్రమం తప్పకుండా తినే ఆహారము నుండి వస్తుంది. రోటీ వంటి దానిలో ప్రోటీన్ ను కలపడం ద్వారా, ఆశీర్వాద్, ప్రోటీన్ ను ప్రత్యేకంగా తీసుకోవడానికి బదులు రోజువారి పోషణలో భాగంగా చేసింది.సంప్రదాయికంగా ప్రోటీన్ అథ్లీట్స్, జిమ్ కు వెళ్ళేవారు లేదా సప్లిమెంట్స్ కు సంబంధించినదిగా గుర్తించబడినప్పటికీ, అధిక ప్రోటీన్ ఉన్న ఆశీర్వాద్ ఆటా దానిని ప్రతి ఇంటికి అందుబాటులో తెచ్చింది. గోధుమలు, 10 శాతం సోయా (సంపూర్ణ ప్రోటీన్ వనరు), శనగపప్పు మరియు ఓట్స్ సమ్మేళనముగా తయారు చేయబడిన ఈ పిండి రుచి మరియు రొట్టెల మృదుత్వాన్ని నిలిపి ఉంచుతూ 100గ్రాముల పిండికి సుమారు 15గ్రా ప్రోటీన్ అందిస్తుంది.ఐపిఎల్ నేపథ్యములో హై ఎనర్జీ చిత్రాల సీరీస్ ద్వారా ప్రచారము ఈ భావజాలాన్ని ముందుకు తెస్తుంది. ఇందులో అసాధారణ ప్రదర్శన హాస్యభరితంగా ఒక సమాధానానికి ముడిపడి ఉంది: రోటీ. తేలికపాటి మార్పిడి రోజువారి ఆహార ఎంపికలు మంచి శక్తిని అందిస్తుందనే ఒక లోతైన సందేశాన్ని వెల్లడిస్తుంది.క్రీడామైదానములో అనుకోని బలాన్ని ప్రదర్శించే ఒక బాలుడి నుండి ఒక తల్లి లేదా తండ్రి రోజంతా శక్తివంతంగా గడపడం వరకు, ఈ ప్రచారము ప్రోటీన్ ను కేవలం ఒక పోషకం మాత్రమే కాకుండా, రోజువారి పనులకు కీలక సహాయకారిగా నిలుపుతూ దానిని కేవలం క్రీడలకు మాత్రమే పరిమితం చేయకుండా, వాటికి మించి విస్తరింపజేస్తుంది హై ఎనర్జీ నేపథ్యముతో, ఇటీవలి ఐపిఎల్ కేంద్రక వీడియో ప్రకటనలో ఒక సిక్స్ కొట్టిన క్షణాన్ని చూపుతుంది, దీని వెంటనే ఇప్పుడు-ప్రసిద్ధి చెందిన ఒక ప్రశ్న "ఏం తినేషి వచ్చాడో?" వస్తుంది. సమాధానములో పెద్ద మలుపు ఉంటుంది: సులభమైన, సుపరిచితమైన మరియు చాలా భారతీయ కుటుంబాలలో ఉండేది రోటి. ఆ తరువాత చిత్రములో హై ప్రోటీన్ ఉన్న ఆశీర్వాద్ ఆటాతో చేయబడే రొట్టెలు చూపబడతాయి. కేవలం మూడు రొట్టెలు రోజువారి ప్రోటీన్ ఆవశ్యకతలో సుమారు 25 శాతం అందిస్తాయి కాబట్టి, ఇది రోజువారి భోజనములో ప్రోటీన్ ను చేర్చుటకు ఒక సులభమైన పద్ధతి.హాస్యము మరియు సందర్భోచితత్వాల కలయికతో, ఈ ప్రచారము రోజువారి పౌష్టికాహారానికి ఒక తాజా దృక్పథాన్ని తీసుకొస్తుంది, తద్వారా సంక్లిష్టత నుండి మెరుగైన పనితీరు రాదని, సులభమైన మరియు తినే ఆహారంలో ఏముందనే దానితోనే మొదలయ్యే మీ ఆరోగ్యపు అలవాట్ల నుండి వస్తుందని వినియోగదారులకు గుర్తుచేస్తుందని ఐటీసీ లిమిటెడ్ బిజినెస్ యూనిట్ చీఫ్ అనూజ్ రుస్తోగి అన్నారు. "ఏం తినేషి వచ్చాడో?" తో, మేము ఒక కమ్యూనికేషన్ ప్రచారము మించి ఒక సాంస్కృతిక స్పందనను సృష్టించాలని అనుకున్నాము. చాలాకాలంగా, ప్రోటీన్ ఒక ప్రయత్నము, మార్పు లేదా సప్లిమెంటేషన్ అవసరమైనదిగా చూడబడుతుంది. రోజువారి ప్రోటీన్ అవసరాలను పూర్తి చేయుటకు రొట్టె ఒక అర్థవంతమైన పాత్ర పోషించగలదు అని చూపించడాన్ని సులభతరం చేయడం మా ప్రయత్నం. ఈ ప్రచారం ద్వారా, మెరుగైన పనితీరు మరియు రోజువారి బలము ఇంటి వద్ద చిన్న చిన్న, క్రమం తప్పని అలవాట్లతో ప్రారంభం అవుతాయని మేము పునరుద్ఘాటిస్తున్నాము. అన్నారు. ఈ ఐపిఎల్ సీజన్ లో, హై ప్రోటీన్ తో ఆశీర్వాద్ ఆటా ఒక సుపరిచితమైన ప్రశ్న గురించి పునరాలోచన చేయాలని మరియు రోజువారి పోషణమరియు బలానికి సమాధానము వారి భోజనములో ఏమి ఉంది అనేదాని కనుగొనాలని భారతదేశాన్ని ఆహ్వానిస్తోంది.ఆశీర్వాద్ ఆటా విత్ హై ప్రోటీన్ ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాదు, చెన్నై మరియు కోల్?కత్తా నగరాలలో ఈ-కామర్స్ ప్లాట్ఫార్మ్ పై 1కేజి మరియు 5కేజీల ఎస్?కేయూలలో అందుబాటులో ఉందని చెప్పారు.

# విత్తనాల కొనుగోలులో అప్రమత్తతే రైతుకు రక్షణ

**నాణ్యత, బిల్లులు తప్పనిసరి**
**రైతులకు మేడ్చల్ వ్యవసాయ అధికారి మాధవరెడ్డి సూచన**

మేడ్చల్, మే 28 (నగర నిజం): విత్తనాల కొనుగోలు సమయంలో రైతులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, సరైన నాణ్యత గల విత్తనాల ఎంపికే పంట దిగుబడికి కీలకమని వ్యవసాయ శాఖ అధికారి మాధవరెడ్డి స్పష్టం చేశారు. రైతులు ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ ధరల మోసాలకు లోనవకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.

**నాణ్యత లేని విత్తనాలతో భారీ నష్టం:**
నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాల వాడకం వల్ల మొలక శాతం తగ్గిపోవడం, పంట ఎదుగుదల సరిగా లేకపోవడం, చివరికి దిగుబడి భారీగా పడిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయని ఆయన తెలిపారు. ఒక్కసారి పంట నష్టపోతే రైతు పెట్టుబడి మొత్తం వృథా అయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.

**బిల్లులు తప్పనిసరిగా భద్రపరచాలి:**
విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రైతులు తప్పనిసరిగా రసీదు (బిల్) తీసుకోవాలని సూచించారు. బిల్లులో విత్తన రకం, కంపెనీ పేరు, బ్యాచ్ నంబర్, తయారీ తేదీ, ధర వంటి వివరాలు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు ఈ బిల్ ముఖ్య ఆధారంగా ఉపయోగపడుతుందని చెప్పారు.

**ప్రభుత్వ గుర్తింపు కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలి:**
ప్రైవేట్ వ్యక్తులు, అనధికార విక్రేతల వద్ద విత్తనాలు కొనుగోలు చేయకూడదని ఆయన హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అనుమతి పొందిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయడం ద్వారా నాణ్యతను నిర్ధారించుకోవచ్చని తెలిపారు.

**ముందస్తు జాగ్రత్తలతోనే మంచి దిగుబడి:**
పంట రకం ఎంపికలో కూడా రైతులు జాగ్రత్తగా ఉండాలని, భూమి స్వభావం, వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను పరిశీలించి సరైన విత్తనాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. అవసరమైతే స్థానిక వ్యవసాయ అధికారుల సలహా తీసుకోవాలని పేర్కొన్నారు.



**ఫిర్యాదు వ్యవస్థపై అవగాహన:**
ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినా లేదా అనుమానం వచ్చినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని మాధవరెడ్డి తెలిపారు. దీంతో తక్షణ చర్యలు తీసుకుని ఇతర రైతులను నష్టాల నుంచి కాపాడవచ్చని చెప్పారు.రైతులు ఈ సూచనలు పాటిస్తే పెట్టుబడికి తగిన ఫలితం పొందడంతో పాటు పంట దిగుబడి మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీలో కవితాబెన్ నియామకం



సూరత్, 28 మే (నగర నిజం) : సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ వార్డు సభ్యురాలు లింబాయత్‌కు చెందిన కవితాబెన్ స్టాండింగ్ కమిటీలో సభ్యురాలిగా నియామకం కావడంతో సూరత్ జనరల్ సమాజ్ యువ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొని కవితాబెన్‌కు అభినందనలు తెలిపారు. పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కవితాబెన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. స్టాండింగ్ కమిటీలో సభ్యురాలిగా నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ముఖ్యంగా మహిళలు, యువతకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా సూరత్ జనరల్ సమాజ్ యువ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి ఎదిగి ప్రజల మద్దతుతో కవితాబెన్ ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమన్నారు. ఆమెకు స్టాండింగ్ కమిటీలో అవకాశం రావడం లింబాయత్ ప్రాంత ప్రజలకు గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, మహిళలు, యువకులు, సామాజిక కార్యకర్తలు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# ఘనంగా కోటి పార్థివ లింగార్చన మహోత్సవం



నిర్వాహకులను అభినందిస్తున్న కోటి పార్థివ లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ

మెదక్, 28, మే (నగర నిజం) :శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో మెదక్‌లోని బోరంచమ్మ, సరస్వతి మాత దేవాలయ ప్రాంగణంలో శ్రీ పార్శ్యం రత్న, మంజుల స్నేహ బృందం పర్యవేక్షణలో కోటి పార్థివలింగార్చన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ముందుగా దీపారాధన, కలశ స్థాపన, గణపతి పూజ, గౌరీ పూజ, నవగ్రహ ఆరాధన నిర్వహించారు. అనంతరం భక్తులు పుట్టమన్నుతో 108 పార్థివ లింగాలను తయారు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, భస్మార్చన, పుష్పార్చన, బిల్వార్చన, ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి, బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ మాట్లాడుతూ బాసర క్షేత్రంలోని ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగంలో కోటి పార్థివలింగ స్తూపాన్ని నిర్మించినట్లు తెలిపారు. కోటి పార్థివ శివలింగాల స్థాపన లక్ష్యంగా ఇప్పటివరకు సుమారు 90 లక్షల శివలింగాలను భక్తులతో తయారు చేయించి ప్రతిష్ఠించినట్లు చెప్పారు. ఇంకా 10 లక్షల శివలింగాలు తయారు చేయాల్సి ఉందని తెలిపారు. ఆసక్తి గల మహిళా బృందాలు 9948332032 నంబర్‌ను సంప్రదిస్తే పుట్టమన్నును ఉచితంగా అందించి శివలింగాల తయారీతో పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించి వాటిని కోటి పార్థివలింగ స్తూపంలో నిక్షిప్తం చేస్తామని వెల్లడించారు. కార్యక్రమ నిర్వాహకురాలు లక్ష్మీ సౌభాగ్యవతి పార్శ్యం రత్న మాట్లాడుతూ అధిక మాసంలో ఏకాదశి తిథి రోజు పార్థివలింగార్చన నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా బాసర సరస్వతీ స్తూప పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.



కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, పరిసర కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

